సాక్షి
తిరుపతి
గురువారం : 9 : మే : 2024



కసిమ్మిట్ట సర్పంచ్‌పై దాడి
నారాయణవనం మండలం, కసిమ్మిట్ట సర్పంచ్, ఆమె భర్తపై టీడీపీ గూండాలూ దాడికి పాల్పడ్డారు. - 8లో



శ్రీవారి సేవలో ప్రముఖులు
తిరుమల శ్రీవారిని బుధవారం ఇండియన్ టేబుల్ టెన్నిస్ ప్లేయర్ సైనా జైస్వాల్ దర్శించుకున్నారు. - 8లో



పల్లెవించిన ప్రగతి
వెంకటగిరి నియోజకవర్గంలో 'సాక్షి' బృందం విలేజ్ విజిట్ నిర్వహించింది. పల్లెల్లో ప్రగతి సొబగులను తిలకించింది. - 8లో

న్యూస్‌రీల్

ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి ఎడ్యుకేషన్ : జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐ కళాశాలల్లో 2024-25వ విద్యా సంవత్సరంలో వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తిరుచానూరు రోడ్డు, పద్మావతీపురంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్, జిల్లా కన్వీనర్ వీ.శ్రీలక్ష్మి తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 10వ తేదీ సాయంత్రం 5గంటలలోపు 'ఐటీఐ.ఏపీ.జీఓవీ.ఇన్' వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఈ నెల 10 నుంచి జూన్ 10వ తేదీలోపు సమీపంలోని ఏదేనీ ప్రభుత్వ ఐటీఐ కళాశాలల్లో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ చేయించుకోవాలని కోరారు. వివరాలకు 94928 61369, 93989 62635, 94908 06942 నంబర్లలో సంప్రదించాలని ఆమె సూచించారు.

పాలిసెట్ ఫలితాల్లో 88శాతం ఉత్తీర్ణత

తిరుపతి ఎడ్యుకేషన్ : పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశాలకు పదో తరగతి విద్యార్హతతో ఏప్రిల్ 27వ తేదీన రాష్ట్ర సాంకేతిక విద్యా శాఖ పాలిసెట్-2024 ప్రవేశ పరీక్షను నిర్వహించింది. ఈ ప్రవేశ పరీక్షకు సంబంధించిన ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. ఈ ఫలితాల్లో తిరుపతి జిల్లా నుంచి 88 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. పరీక్షకు జిల్లా నుంచి బాలబాలికలు 4.436 మంది హాజరయ్యారవ్వగా.. 3,909 (88 శాతం)మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తిరుపతిలోని ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్, పాలిసెట్ జిల్లా కన్వీనర్ డాక్టర్ వై.ద్వారకనాథ్‌రెడ్డి తెలిపారు.

జిల్లా టాపర్లు వీరే

పాలిసెట్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో జిల్లాకు చెందిన విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించారు. ఈ ఫలితాల్లో వడమాలపేట మండలం , కదిరిమంగళంకు చెందిన కొమిండల సాహిత్ 120 మార్కులకుగాను 118 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 24వ ర్యాంకు, జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకును సాధించాడు. అలాగే పెళ్లకూరు మండలం, తాళ్వాయిపాడు గ్రామానికి చెందిన కట్టా వెంకటసత్యం 115 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 153వ ర్యాంకు, జిల్లా స్థాయిలో రెండో ర్యాంకు, నాయుడుపేటకు చెందిన గుంటుమడుగు జ్ఞానేష్ 114 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 172వ ర్యాంకు, జిల్లా స్థాయిలో మూడో ర్యాంకు సాధించాడు.

శ్రీవారి దర్శనానికి 8 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో కంపార్ట్‌మెంట్లు అన్నీ ఖాళీగా ఉన్నాయి. మంగళవారం అర్ధరాత్రి వరకు 65,146 మంది స్వామివారిని దర్శించుకోగా 25,306 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.3.02 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. దర్శన టిక్కెట్లు లేని భక్తులకు 8 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనం లభిస్తోంది.

సాంకేతిక రంగాల ప్రగతికి సైన్స్ విద్యార్థులే చుక్కాని



కార్యక్రమంలో మాట్లాడుతున్న వీసీ శ్రీకాంత్‌రెడ్డి

తిరుపతి సిటీ: శాస్త్ర, సాంకేతిక రంగాల ప్రగతికి సైన్స్ విద్యార్థులు చుక్కాని వంటివారని ఎస్వీయూ వీసీ శ్రీకాంత్‌రెడ్డి కొనియాడారు. బుధవారం వర్సిటీ శ్రీనివాస ఆడిటోరియంలో సైన్స్ కళాశాల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ సైన్స్ కళాశాల పరిశోధన, అభివృద్ధి, పేటెంట్స్ విషయాల్లో ముందజలో ఉందన్నారు. సైన్స్ విద్యార్థులు చురుకుదనం, మేధస్సులో ముందు వరుసలో ఉండడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగస్వామ్యాన్ని కలిగి ఉండడం సంతోషించదగ్గ విషయమన్నారు. నాక్ ఏ గ్రేడ్ సాధించడంలో సైన్స్ కళాశాల చూపిన ప్రతిభ ప్రశంసనీయమన్నారు. విద్యార్థులు శ్రమను ఆయుధంగా చేసుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. విశిష్టత అతిథి, ఎన్ఆర్ఎల్ డైరెక్టర్ డాక్టర్ అమిత్‌కుమార్ పాత్ర మాట్లాడుతూ సైన్స్‌డే ఉత్సవాలు మనలోని ప్రతిభాపాటవాలు ప్రదర్శించే వేదికలని తెలిపారు. అనంతరం ప్రిన్సిపల్ తులసీ రామకృష్ణారెడ్డి 2023-24 విద్యాసంవత్సరంలో సైన్స్ కళాశాలలో జరిగిన పరిశోధనలు, జాతీయ, అంతర్జాతీయ సదస్సుల వార్షిక నివేదికను చదివి వినిపించారు. క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. సాంస్కృతక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. రిజిస్ట్రార్ మహ్మద్ హుస్సేన్, వైస్ ప్రిన్సిపల్ పద్మావతి, వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్లు, డీన్లు పాల్గొన్నారు.

ఆక్రమణల అనకొండ ఆరణి



గుడిపాల మండలం పానాటూరు వద్ద ఆరణి కబ్జా చేసిన ప్రభుత్వ భూమి

విలువలు లేవు.. సిద్ధాంతాలు లేవు.. పార్టీలతో పనిలేదు.. ఏదో ఒక జెండా నీడలో టికెట్ తెచ్చుకోవడం.. పోటీ చేయడం.. కాసులు వెదజల్లడం.. ఓటర్లను ప్రలోభపెట్టడం.. నమ్మి బరిలో దింపిన నాయకుడి విశ్వసనీయతను వాడుకోవడం.. ఎన్నికల్లో గెలవడం.. పెట్టుబడిగా పెట్టిన సొమ్మును రాబట్టుకునేందుకు పక్కదార్లు తొక్కడం.. అవినీతినే ప్రధాన ఆదాయవనరుగా మార్చుకోవడం.. ఓటేసిన ప్రజలను వంచించడం.. రాజకీయ జన్మనిచ్చిన నేతకు వెన్నుపోటు పొడవడం.. తల్లిలాంటి పార్టీకి ద్రోహం చేయడం.. మరో గూటికి చేరిపోవడం.. మళ్లీ అక్రమాలకు కొత్తగా శ్రీకారం చుట్టడం.. ఇంతటి ఉపోద్ఘాతం ఎవరి గురించి అనుకుంటున్నారా.. అదేనండి ఇప్పటి వరకు చిత్తూరు ఎమ్మెల్యేగా చక్రం తిప్పి.. ఇప్పుడు తిరుపతి దారి పట్టారే ఆయనేనండీ బాబూ.. ఆరణి శ్రీనివాసులు అలియాస్ జంగాలపల్లి శ్రీనివాసులు. సదరు శాసనసభ్యుడి ఘనతే ఇదంతా. వైఎస్సార్‌సీపీ అండతో అందలం ఎక్కి.. తర్వాత చిత్తూరు జనాలను తొక్కి.. నియోజకవర్గంలో కనిపించిన భూములను మెక్కి.. రూ.కోట్లు బొక్కిన ఈ అక్రమణల అనకొండ ఇప్పుడు తన కబ్జాల పర్వం కొనసాగించేందుకు పవిత్ర తిరునగరికి పాకింది. పకడ్బందీ ప్రణాళికతో తన భూదందా చేసేందుకు రంగం సిద్ధం చేసుకుంటోంది.

- చిత్తూరు నియోజకవర్గంలో యథేచ్ఛగా భూకబ్జాలు
- సుమారు 250 ఎకరాలకు పైగా స్వాహా
- ఇప్పుడు తిరుపతిలో అక్రమాలకు సన్నాహాలు
- రూ.కోట్లు కూడబెట్టుకోవడమే అజెండా
- ఇద్దరు విశ్రాంత అధికారులతో పకడ్బందీ ప్రణాళిక
- తిరునగరిని దోచుకోవడమే లక్ష్యంగా అడుగులు

చిత్తూరు అర్బన్ : శాసన సభ్యుడిగా ఎన్నికైన వ్యక్తి ప్రజల్లో విశ్వసనీయత సంపాదించుకోవాలి. అయితే చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రజలకు పెట్టింది ఏమీలేదుకానీ.. ఆయన మాత్రం బాగానే సంపాదించుకున్నారు. ప్రభుత్వ భూమి కనిపిస్తే చాలు, దర్జాగా కబ్జా చేసేశారు. ఒకటీ, రెండూ కాదు చిత్తూరు నియోజకవర్గంలో వందల ఎకరాలను మింగేశారు. అయినా ఆరణి భూదాహం తీరలేదు. తాజాగా పార్టీ మారి చిత్తూరు నుంచి తిరుపతికి మకాం మార్చి అక్కడ జనసేన అభ్యర్థిగా పోటీకి దిగాడు. తిరుపతిలో గెలిస్తే అక్కడి భూములను ఎలా స్వాహా చేయాలో ముందుగానే ప్రణాళిక రచించుకున్నట్లు తెలిసింది.

మాటేసి.. కాజేసి

- గుడిపాల మండలంలోని నారగల్లు రెవెన్యూ భూముల్లో దాదాపు 50 ఎకరాలను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కాజేశారు. ఈ భూమి విలువ సుమారు రూ.150 కోట్లు. ఎవరికీ ఎలాంటి అనుమానం రాకుండా తన బంధువుల పేరిట వ్యవసాయ భూముల కింద దీన్ని కేటాయించినట్లు రికార్డుల్లోకి ఎక్కించేశారు.
- గుడిపాల మండలంలోని చిత్తూరు-వేలూరు రోడ్డులో జాతీయ రహదారిని ఆనుకుని వున్న రూ.18 కోట్లు విలువ చేసే 7 ఎకరాలను ఆక్రమించేశారు. అలాగే చెన్నై-బెంగళూరు నాలుగు లేన్ల జాతీయ రహదారి సమీపంలోని రూ.3 కోట్ల విలువైన ఒక ఎకరాను తన భార్య తరపు కుటుంబీకులపై మార్చేసి, వ్యవసాయభూమిగా చూపించుకున్నారు.
- చిత్తూరులోని తేనెబండలో బెంగళూరు-కాణిపాకం ఆరు వరుసల జాతీయ రహదారి సమీపంలోని 44 ఎకరాల్లో తన కంపెనీకి చెందిన స్టోన్ క్రషింగ్ యూనిట్ కోసం కార్పొరేషన్ అధికారుల నుంచి ఎన్‌ఓసీ తీసుకున్నారు. ప్రభుత్వ పరిశీలనలో ఉండగానే 44 ఎకరాలను తన ఆధీనంలోకి తెచ్చుకున్నారు. బహిరంగ మార్కెట్‌లో ఈ భూమి ఖరీదు రూ.200 కోట్లకు పైనే ఉంటుందని అంచనా.
- చిత్తూరులోని బండపల్లె రెవెన్యూ 194 వెంకటాపురంలో 10 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేసి, తన బినామీల పేరిట రాయించుకున్నాడు. గాండ్లపల్లె రెవెన్యూ పరిధిలో రూ.10.50 కోట్ల విలువైన 13 ఎకరాలను చదును చేయించి, తన అనుచరులతో మామిడి చెట్లు నాటించేశారు. నల్లప్పకండ్రిగలో 3 ఎకరాల బీడును తన దూరపు బంధువు పేరుపై రాయించి, ఆపై మామిడి మొక్కలు నాటించారు.
- చిత్తూరులోని 77-గాండ్లపల్లె రెవెన్యూలో సర్వే నంబరు -35/1, 36లో ఉన్న 2.84 ఎకరాలను 2012లో అప్పటి మాస్టర్‌ప్లాన్ ప్రకారం స్థానిక ప్రజల కోసం రిక్రియేషన్ క్లబ్ జోన్‌లో ఉంచారు. కానీ, ఎమ్మెల్యే ఆరణి మాత్రం రూ.15 కోట్లు పలికే ఈ స్థలాన్ని రెసిడెన్షియస్ జోన్ పరిధిలోకి తీసుకొచ్చి ఆక్రమించుకున్నారు.
- చిత్తూరు నగరంలోని బీసీ నాయుడు కాలనీలో ఒక అడుగు స్థలం రూ.4,500 పలుకుతోంది. ఇక్కడున్న కాలువ పొరంబోకును దర్జాగా కబ్జా చేసేశారు. రూ.80 లక్షలు విలువ చేసే ఈ స్థలం కబ్జాలో మున్సిపల్ కార్పొరేషన్‌లో ఇదివరకు పని చేసిన ఓ అధికారి సహకరించినట్లు తెలిసింది.

తిరుపతి భూములపై కన్ను

ఆరణి శ్రీనివాసులు కన్ను ఇప్పుడు తిరుపతి నియోజకవర్గంలోని అత్యంత విలువైన భూములపై పడింది. ఆయన ముందు చూపు ఎలా ఉంటుందంటే.. రెండు పర్యాయాలు తాను ఎమ్మెల్యేగా చిత్తూరులో పోటీ చేసి ఓడిపోయినందుకు కూడా బాధపడరు. తన ఓటమి, గెలుపునకు ఎంతెంత ఖర్చయ్యిందో రూపాయితో సహా లెక్కలు రాసుకుంటారు. అలా చిత్తూరులో గత ఐదేళ్లుగా భూ బకాసురుడి అవతారంలో తన జమాఖర్చులను పూర్తిగా సరిచేసుకున్నారు. ప్రస్తుతం తిరుపతి నియోజకవర్గంపై కన్నేశారు. ప్రభుత్వ భూములు ఎక్కడ ఉన్నాయి..? ఎలా తెలుసుకోవాలి..? అనేదానిపై దృష్టి పెట్టారు. గతంలో తిరుపతి ఆర్డీఓ కార్యాలయంలో పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన ఓ అధికారిని, ఉమ్మడి జిల్లాగా ఉన్నపుడు చిత్తూరు రెవెన్యూ విభాగంలో పనిచేసిన మరో విశ్రాంత అధికారిని వెంటబెట్టుకున్నారు. వారి ద్వారా భూ రికార్డులు, క్షేత్రస్థాయిలో తిరుపతి నియోజకవర్గంలోని భూముల స్థితిగతులను క్షుణ్ణంగా అధ్యయనం చేస్తున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా చిత్తూరు నుంచి ఓ బృందాన్ని తీసుకువచ్చి తిరుపతిలో ఈ వివరాలను సేకరించే పనులు అప్పగించారు. ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు కుమ్మరించిన రూ.కోట్లను గెలిచిన తర్వాత రాబట్టుకునేందుకు పకడ్బందీగా ప్రణాళిక రూపొందించుకున్నట్లు సమాచారం.



చిత్తూరులోని బండపల్లెలో తన బినామీలకు కేటాయించిన ప్రభుత్వ భూమి.. దానికి ముళ్లకంచె వేసిన ఆరణి అనుచరులు



చిత్తూరులోని గాండ్లపల్లె రెవెన్యూలో ఆరణి శ్రీనివాసులు అధీనంలో ఉన్న ప్రభుత్వ భూమి

14 నుంచి తిరుపతి గంగజాతర



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

- రాష్ట్ర పండుగకు పటిష్ట ఏర్పాట్లు

తిరుపతి అర్బన్: తిరుపతి తాతయ్యగుంట గంగ జాతర రాష్ట్ర పండుగగా ప్రకటించిన నేపథ్యంలో ఈ నెల 14 నుంచి 22వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. బుధవారం ఆయన కలెక్టరేట్‌లో జాతర ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. తిరుపతి కార్పొరేషన్ కమిషనర్‌తోపాటు డీఆర్వో పెంచల కిషోర్‌ను సమన్వయం చేసుకుని ప్రణాళిక ప్రకారం ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ప్రధానంగా జాతర సందర్భంగా శానిటేషన్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. జాతర ముగింపు రోజు భక్తుల రద్దీ నేపథ్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టాలని చెప్పారు.

జాతర మహోత్సవ వివరాలు

తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతర సందర్భంగా మే 14 మంగళవారం చాటింపు, 15న బైరాగి వేషం, 16న బండ వేషం, 17న తోటి వేషం, 18న దొర వేషం, 19న మాతంగి వేషం, 20న సున్నపు కుండలు, 21న గంగమ్మకు చప్పరం, 22న విశ్వరూప దర్శనం ఉంటుందని కలెక్టర్ వెల్లడించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు.దేవదాయ శాఖ మల్టీజోన్-2 రీజనల్ జాయింట్ కమిషనర్ ఎండోమెంట్స్ ఎస్వీఎస్ఎన్.మూర్తి, తాతయ్యగుంట గంగమ్మ ఆలయ ఈఓ మమత తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్‌కు పటిష్ట ఏర్పాట్లు

- జిల్లాలో ఏడు అసెంబ్లీలకు 133 మంది అభ్యర్థులు
- తిరుపతి పార్లమెంట్ బరిలో 23 మంది
- యువ ఓటర్లు 41,993 మంది



ప్రవీణ్‌కుమార్, కలెక్టర్

తిరుపతి అర్బన్: సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌కు సమయం ఆసన్నమైంది. మరో మూడు రోజుల్లో పోలింగ్ నిర్వహించడానికి యంత్రాంగం సమాయత్తమైంది. ఈ మేరకు పకడ్బందీగా ఏర్పాట్లు చేపడుతోంది. దీనిపై బుధవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ మరో మూడు రోజుల్లో (ఈ నెల 13వ తేదీ) పోలింగ్ డేకు అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేశామని చెప్పారు. ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సారి పోలింగ్ శాతాన్ని పెంచడమే లక్ష్యంగా పెద్ద ఎత్తున ప్రచారం చేసినట్టు వెల్లడించారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మొత్తం 133 మంది అభ్యర్థులు బరిలో ఉన్నట్టు తెలిపారు. అలాగే తిరుపతి పార్లమెంట్ పరిధిలో 23 మంది పోటీలో ఉన్నట్టు వెల్లడించారు.

జిల్లాలో ఎన్నికల బరిలో..

నియోజకవర్గం		అభ్యర్థుల సంఖ్య
తిరుపతి పార్లమెంట్‌కు	-	23
తిరుపతి అసెంబ్లీకి	-	46
చంద్రగిరి అసెంబ్లీకి	-	24
శ్రీకాళహస్తి అసెంబ్లీకి	-	15
సత్యవేడు అసెంబ్లీకి	-	15
గూడూరు అసెంబ్లీకి	-	14
వెంకటగిరి అసెంబ్లీకి	-	10
సూళ్లూరుపేట అసెంబ్లీకి	-	09

నియోజకవర్గం	పురుషులు	స్త్రీలు	ట్రాన్స్‌జెండర్స్	పీడబ్ల్యూడీ	సర్వీసెస్	యువత	85 ఏళ్లు	మొత్తం
గూడూరు	1,19,164	1,26,007	34	3174	36	5320	1395	2,45,205
సూళ్లూరుపేట	1,18,094	1,24,492	24	4209	94	5277	1081	2,42,610
వెంకటగిరి	1,18,888	1,24,690	04	3490	55	5341	1468	2,43,582
చంద్రగిరి	1,52,988	1,62,109	62	4221	399	8063	1255	3,15,159
తిరుపతి	1,49,846	1,52,622	35	2024	93	6461	1498	3,02,503
శ్రీకాళహస్తి	1,19,973	1,8,549	14	3278	97	6645	653	2,48,536
సత్యవేడు	1,04,377	1,10,997	11	4200	88	4900	574	2,15,385
మొత్తం	8,83,330	9,29,466	184	24,596	862	42,007	7,924	18,12,980

ప్రజలకు ఏమి చేశారో చెప్పలేదు పవన్!



తిరుపతి 12వ డివిజన్ ఎన్నికల ప్రచారంలో కరపత్రాలను పంచుతున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి మంగళం: 'సింగడు అద్దంకి రానూ వచ్చాడు.. పోనూ పోయాడు' అన్నట్టుగా చంద్రబాబు, పవన్ కల్యాణ్ తిరుపతికి వచ్చారు, తిరిగి పోయారే తప్ప ప్రజలకు ఏమి చేస్తారో, గతంలో ఏమి చేశారో చెప్పకుండా వెళ్లిపోయారని స్థానిక ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి ప్రశ్నించారు. ఏదో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తిరుపతికి వస్తున్నారంటే గతంలో వారు తిరుపతికి ఏమైనా అద్భుతాలు చేశారు.. చెబుతారనుకుంటే కేవలం తమను తిట్టడానికి, తమపై ఆరోపణలు చేయడానికి రాసుకొచ్చిన స్క్రిప్ట్‌ను చదివేసి వెళ్లి పోయారన్నారు. తిరుపతి 12వ డివిజన్‌లో బుధవారం కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎస్‌కే.బాబు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గత 14ఏళ్ల చంద్రబాబు పాలనలో ప్రజలకు ఏమి మేలు చేశాడో చెప్పుకునే ధమ్ము, ధైర్యం వాళ్లకుందా? అని ప్రశ్నించారు. అదే జగనన్న అందించిన అనేక సంక్షేమ పథకాలు, తిరుపతిలో అభినయ్ చేసిన అభివృద్ధిని చెప్పుకునే ధైర్యం తమకుందని చెప్పారు. ఆరణి శ్రీనివాసులు తిరుపతిలో చేయని ఆరాచకాలు, అక్రమాలు లేవన్నారు. ఆయన కర్ణాటక నుంచి చీప్ లిక్కర్ మద్యంను కంటైనర్‌లో తరలిస్తూ పట్టుబడడమేనా తిరుపతి పవిత్రను కాపాడడమంటే అని ప్రశ్నించారు. అధికార దాహంతో తమ కార్పొరేటర్లు, నాయకులకు డబ్బులు ఎరవేసి తనవైపు తిప్పుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాడని మండిపడ్డారు. రాన్ను ఎన్నికల్లో నగర ప్రజలు అభినయ్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించి ఆరణి శ్రీనివాసులును చిత్తూరుకు పార్సల్ చేయనున్నారని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాసులురెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు నల్లాని బాబు, పార్టీ యూత్ నాయకుడు ఎస్‌కే.జానీ, నాయకులు హరి, కిరణ్ రాయల్, వినోద్‌రాయల్, రాముంరాయల్, మొగరాల శివ, అనీల్‌రెడ్డి పాల్గొన్నారు.

మతి భ్రమించిందా బాబూ?



మేర్లపాక ఎన్నికల ప్రచారంలో తిరుపతి ఎంపీ అభ్యర్థి డాక్టర్ మద్దిల గురుమూర్తి

ఏర్పేడు: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మృతి భ్రమించి మాట్లాడుతున్నారని తిరుపతి ఎంపీ అభ్యర్థి డాక్టర్ మద్దిల గురుమూర్తి ధ్వజమెత్తారు. బుధవారం మండలంలోని మేర్లపాక, ఎస్సీ కాలనీలో ఆయన ఎన్నికల ప్రచారంలో పాల్గొని ప్రసంగించారు. ఏ పార్టీకి అయినా సొంత నిర్ణయాలు, మేనిఫెస్టో, విధివిధానాలు ఉంటాయన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో చిన్న పార్టీలు కూడా సొంతంగా మేనిఫెస్టో రూపొందించుకున్నాయని, కానీ టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మాత్రం సొంత మేనిఫెస్టో తయారు చేసుకోలేకపోయారని ఎద్దేవా చేశారు. మీకు లబ్ధిచేకూరి ఉండి ఉంటేనే ఓటు వేయండని చెప్పిన దమ్మున్న నాయకుడు సీఎం జగనన్నే అన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై రెండు సార్లు బటన్ నొక్కి వైఎస్సార్ సీపీని గెలిపించాలని ఓటర్లను ఆయన అభ్యర్థించారు. మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, సర్పంచ్ గంగాధరం, ఎంపీటీసీ భరత్‌కుమార్, పార్టీ నాయకులు చంద్ర, గురవయ్య, గాండ్ల శివకుమార్ పాల్గొన్నారు.

22న నృసింహ జయంతి

తిరుమల: తిరుమల శ్రీవారి ఆలయంలో మే 22న నృసింహ జయంతి జరగనుంది. వైశాఖ మాస ఉత్సవాల్లో భాగంగా తిరుమల వసంత మండపంలో మధ్యాహ్నం 3 నుంచి నరసింహస్వామి వారి పూజ నిర్వహించనున్నారు. కార్యక్రమాన్ని వేంకటేశ్వర భక్తి చానల్ ప్రత్యక్ష ప్రసారం చేయనుంది.

క్లుప్తంగా

కసిమ్మిట్ట సర్పంచ్‌పై దాడి

నారాయణవనం: మండంలోని కసిమ్మిట్ట సర్పంచ్‌పై టీడీపీ గూండాలు దాడికి పాల్పడ్డారు. సర్పంచ్ శశికళ, ఆమె భర్త అయ్యప్ప కథనం.. మండలంలోని భీమునిచెరువు, కసిమ్మిట్ట, తిరువట్టం, వెత్తలతడుకులలో మంగళవారం నుంచి గ్రామ జాతర ప్రారంభమైంది. జాతరలో భాగంగా కసిమ్మిట్టలో మంగళవారం రాత్రి కొలువుదీరిన నడివీధి గంగమ్మ వద్ద ఏర్పాట్లను సర్పంచ్ భర్త అయ్యప్ప, గ్రామ పెద్దలు పర్యవేక్షిస్తున్నారు. అదే సమయంలో గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు ఢిల్లీబాబు, సతీష్ కావాలనే అయ్యప్పతో గొడవకు దిగారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలం జాతర కోసం ఇచ్చిన విరాళాన్ని ఎందుకు నిరాకరరించావంటూ విరుచుకుపడ్డారు. అంతటితో ఆగక ఇంట్లోకి చొరబడి అయ్యప్పపై దాడికి యత్నించారు. అడ్డొచ్చిన భార్య శశికళను పక్కకు తోసేశారు. ఈ మేరకు అయ్యప్ప స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ సొరకాయలు, ఎస్సీ నాయకులు ఆరుముగం, వెంకటేష్, పీజీ బాబు, రాజా, ఎంపీటీసీ సభ్యుడు రవి, పార్టీ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు అశోక్, వైస్ సర్పంచ్ అశోక్‌తో కలిసి అయ్యప్ప మీడియాతో మాట్లాడారు. గత 30 ఏళ్లుగా ఎమ్మెల్యే ఆదిమూలం వెంటా నడిచామన్నారు. ఇప్పుడు టీడీపీలోకి వెళ్లడంతో తామంతా ఆయన వెంట వెళ్లలేదన్న అక్కసుతో దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. అయ్యప్ప ఫిర్యాదుపై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని ఎస్ఐ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ నేటితో ఆఖరు

తిరుపతి అర్బన్: పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు గురువారం మధ్యాహ్నం వరకు మాత్రమే గడువు ఉందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ స్పష్టం చేశారు. ఆ మేరకు పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్న వారంతా ఆయా నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరోవైపు ఇతర జిల్లాల్లో ఓటు ఉండి తిరుపతి జిల్లాలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న వారు గురువారం మధ్యాహ్నం వరకు తిరుపతి ఎస్వీయూ క్యాంపస్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

పోస్టల్ బ్యాలెట్‌కు విశేష స్పందన

జిల్లాలో ఇప్పటి వరకు 23,150 మంది పోస్టల్ బ్యాలెట్ ఓటు కోసం దరఖాస్తు చేసుకోగా.. అందులో వివిధ శాఖల ఉద్యోగులు 21,715 మంది, 33 అత్యవసర శాఖలకు చెందిన వారు 1,265 మంది పోస్టల్ బ్యాలెట్ ఓటును వినియోగించుకున్నారు. మరో 170 మంది మాత్రమే మిగిలి ఉన్నాయి. హోమ్ ఓటింగ్‌కు జిల్లాలో 1,139 మంది దరఖాస్తు చేసుకోగా.. అందులో ఇప్పటివరకు 1,077 మంది ఓట హక్కును వినియోగించుకున్నట్టు తెలిపారు.

'గుడ్' మార్నింగ్



ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా 'సాక్షి' బృందం బుధవారం వెంకటగిరి నియోజకవర్గంలో రోడ్ షో నిర్వహించింది. ముందుగా కలువాయి మండలంలో ప్రారంభమైన రోడ్ షో.. అక్కడి నుంచి గోనుపల్లి మీదుగా రాపూరుకు చేరుకుంది. ఆ తర్వాత వెలికల్లు రోడ్డు మీదుగా డక్కిలిలోకి ప్రవేశించింది. అక్కడి నుంచి బైపాసు మీదుగా వెంకటగిరి పట్టణంలోకి ప్రవేశించింది. వెంకటగిరి నుంచి బాలాయపల్లి మీదుగా సైదాపురం మండలంలోకి చేరుకుని రోడ్ షో ముగించింది. ఆయా మార్గాలలో ప్రజలను పలకరిస్తూ, వారి సాధకబాధకాలు తెలుసుకుంటూ ముందుకు సాగింది. నియోజకవర్గంలోని కలువాయి, రాపూరు, డక్కిలి, వెంకటగిరి, బాలాయపల్లి, సైదాపురం మండలాల్లో జరిగిన అభివృద్ధిపై ఆరా తీసింది. అయా మండలాల ప్రజల సంతోషం వారి మాటల్లోనే..

– సైదాపురం



పల్లెవించిన ప్రగతి!

వెంకటగిరిలో 'సాక్షి' విలేజ్ విజిట్

- ప్రతి గ్రామంలో అధునాతన హంగులతో ప్రభుత్వ భవనాలు
- నాడు–నేడుతో మారిన రూపురేఖలు
- గడప వద్దకే ప్రభుత్వ సేవలు
- హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు

పీహెచ్‌సీలో మెరుగైన వైద్యం



కలువాయిలో వెల్‌నెస్ సెంటర్



మండలంలో గతంలో వైద్యసేవలందక ఇబ్బందులు పడేవాళ్లం. మండల కేంద్రంలో ఉన్న రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వం రూ.3 కోట్లతో అభివృద్ధి చేసింది. సకల సదుపాయాలు సమకూర్చింది. ఖాళీ పోస్టులు భర్తీ చేసింది. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తోంది. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆస్పత్రి పనిచేస్తోంది. అలాగే మండలంలోని వెనకబడిన ప్రాంతమైన దాసరిపల్లిలో రైతు భరోసా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అక్కడ రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు దొరుకుతున్నాయి. చాలా సంతోషంగా ఉంది.. ఇలాంటి ప్రభుత్వమే కదా.. ప్రజలకు కావాల్సింది..?.

– వీరమాచినేని రాజేష్‌కుమార్, దాసరిపల్లి, కలువాయి మండలం

సమస్యలన్నీ ఇక్కడే పరిష్కారం



బాలాయపల్లిలో సచివాలయ భవనం



ఈ ప్రభుత్వం వచ్చాక మండల కేంద్రమైన బాలాయపల్లిలో సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను నూతనంగా నిర్మించింది. అలాగే కోట్టంబేడు గ్రామంలో సచివాలయం, ఆర్బీకే, వెల్‌నెస్ సెంటర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రతి గ్రామంలోనూ వాటర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం చేపట్టింది. ఆర్బీకేల్లో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు దొరుకుతున్నాయి. అన్ని సమస్యలు మా ఊర్లోనే పరిష్కారమవుతున్నాయి. ఏ సర్టిఫికెట్ కావాలన్నా గంటల్లోనే చేతికి వస్తోంది. పేదలకు ఏం కావాలో అన్నీ ఈ ప్రభుత్వం చేసి పెట్టింది.

– కార్తీక్ కోట్టంబేడు, బాలాయపల్లి

ఆధునాతన హంగులతో ఆరోగ్య కేంద్రం



సైదాపురంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం



1989లో ఏర్పాటు చేసిన ప్రాధథమిక ఆరోగ్య కేంద్ర భవనం శిథిలావస్థకు చేరింది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాడు–నేడు పథకం ద్వారా రూ.1.5 కోట్లతో ఆస్పత్రి భవనాన్ని నూతనంగా నిర్మించింది. ఇప్పుడు విశాలమైన గదులు.. రోగులకు అన్ని వసతులు సమకూరాయి. పేదలకు మెరుగైన వైద్యం అందుతోంది. అలాగే సచివాలయం భవనంతో పాటు మండలంలోని పాలూరు, కొమ్మిపాడు గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలను నిర్మించారు. దీంతో పల్లెటూర్లో కూడా ప్రభుత్వ భవనాలు రావడంతో అక్కడే అన్నీ సదుపాయాలు అందుతున్నాయి. మాట మీద నిలబడేవారికే మా మద్దతు ఉంటుంది.

– మల్లారపు పెంచలయ్య, సైదాపురం

సంతోషంగా ఉన్నాం





మిట్టవడ్డిపల్లిలో పూర్తయిన వాటర్ ట్యాంక్

డక్కిలి మండలంలో ఈ ఐదేళ్లలో 47 రక్షిత మంచి ట్యాంక్‌ల నిర్మాణానికి రూ.11.86 కోట్లు మంజూరు చేశారు. ఇందులో 14 మంచి నీటి ట్యాంకులు పూర్తి చేశారు. వీటికిగాను రూ.1.92 కోట్లు ఖర్చుచేశారు. వికేవై సముద్రం గ్రామంలో రూ.16 లక్షల వ్యయంతో సీసీ రోడ్లను నిర్మించారు. అలాగే మండలంలో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలతో పాటు వెల్‌నెస్ సెంటర్ల అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ ప్రభుత్వం వచ్చాక ఎంతో హాయిగా ఉన్నాం. ఇలా పేదలకు ఆదుకునే వారే మళ్లీ రావాలి.

– చింతగుంట రమణయ్య, వీకేవైముద్రం, డక్కిలి మండలం



గోనుపల్లిలోని విలేజ్ హెల్త్‌క్లినిక్ సెంటర్

అందుబాటులో అన్ని సేవలు



సచివాలయం, రైతుభరోసా కేంద్రం, విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్ అన్ని మా గోనుపల్లిలోనే ఏర్పాటుచేశారు. దీంతో ఏపనైనా సకాలంలో జరిగిపోతోంది. మండల కేంద్రమైన రాపూరుకు వెళ్లే బాధ తప్పింది. ప్రభుత్వ సేవలన్నీ గ్రామంలోనే అందడం సంతోషంగా ఉంది. వలంటీర్లే వచ్చి పింఛన్ ఇవ్వడం ఎంతో బాగుంది. ఇలాంటి పాలనే కదా ప్రజలకు కావాల్సింది..?.

– కొప్పుల నరసయ్య, గోనుపల్లి, రాపూరు మండలం



టిడ్కో గృహాలు

కల నెరవేరింది



మేము 20 ఏళ్లుగా బాడుగ ఉంట్లో ఉంటున్నాం. చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నాం. వచ్చే సంపాదన అద్దెకే సరిపోయేది. ఈ ప్రభుత్వం వచ్చాక మా కల నెరవేరింది. టిడ్కో పథకంలో ఇల్లు మంజూరైంది. అలాగే వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలో 1,010 టిడ్కో ఇళ్లు నిర్మించారు. జగనన్న లేఅవుట్లు వేసి అక్కడ అన్ని సదుపాయాలు కల్పించారు. పట్టణంలో తాగునీటికి కూడా ఇబ్బంది లేదు..

– మోపూరు కుమారి, బంగారుపేట

ఫ్యాను హోరు

– బీజేపీ, టీడీపీ, జనసేన కూటమికి షాక్



తిరుపతి : వైఎస్సార్‌సీపీలో చేరిన వాసుదేవ వర్మ, టీడీపీ, జనసేన నాయకులతో ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి మంగళం : సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సమయం దగ్గర పడుతున్న వేళ బీజేపీ, టీడీపీ, జనసేన కూటమికి మరో షాక్ తగిలింది. తిరుపతి పద్మావతిపురంలోని ఎమ్మెల్యే నివాసంలో బుధవారం వైఎస్సార్‌సీపీ నాయకుడు ఎస్.రాజారెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ నాయకుడు శ్రీధర్‌వర్మ సమీప బంధువైన వాసుదేవవర్మతో పాటు గురునాథం, బాబు, భార్గవ్, నిఖిల్, చందు, సాయి, తేజ, రంగనాయకి, జయంతి, ఏ.జయంతి, శంకరమ్మ, దేశమ్మ, మరో 20 మంది వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైఎస్సార్ సీపీ నాయకులు అనిల్‌రెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

ఏర్పేడు: ఏర్పేడు మండలంలోని కందాడు గ్రామానికి చెందిన టీడీపీ, జనసేన నాయకులు చక్రపాణి, ఈశ్వర్, మణికంత, రాజశేఖర్ తదితర 10 మంది నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే మండలంలోని మేర్లపాక పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ సీవీ.రమణయాదవ్ వైఎస్సార్‌సీపీలో చేరారు. మండల ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు రమణయ్య యాదవ్, సర్పంచ్ గంగాధరం, మాజీ సర్పంచ్ వీరరాఘవరెడ్డి, పార్టీ నాయకులు అమరేష్, హరినాథరెడ్డి, పరంధామరెడ్డి, మణి, రాంబత్తెయ్య, దాము, అయ్యప్ప, నాగరాజు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సేవా కార్యక్రమాలు నచ్చి పార్టీలోకి వచ్చా

శ్రీకాళహస్తి: నియోజకవర్గంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలకు ఆకర్షితుడినై వైఎస్సార్‌సీపీలో చేరానని కాపు నేత పోలస్వామి షణ్ముగం తెలిపారు. ఈ మేరకు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో బియ్యపు పవిత్రారెడ్డి సమక్షంలో ఆయన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో స్వర్ణమూర్తి, పగడాల రాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కురుగొండ్లకు భారీషాక్

సైదాపురం: వెంకటగిరి నియోజకవర్గం, సైదాపురం మండలంలోని రామసాగరం గ్రామ పంచాయతీలో ఫ్యాన్ హోరు ఫుల్ జోష్‌లో దూసుకెళ్తోంది. తాజాగా వెంకటగిరి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కురుగొండ్ల రామకృష్ణ ముఖ్యఅనుచరుడు, రాపూరు ఏఎంసీ మాజీ చైర్మన్ బెల్లంకొండ మస్తాన్‌నాయుడుతో పాటు ఆయన అచరులైన 500 మంది బుధవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. రామసాగరం గ్రామంలో బుధవారం వెంకటగిరి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి సమక్షంలో వారు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో దుత్తలూరు గోపాల్‌నాయుడు, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు సరుపూరు జనార్దన్‌నాయుడు, పచ్చా సిద్దయ్యనాయుడు, సరుపూరు శ్రీనివాసులునాయుడు, సరుపూరు సుబ్బయ్య ,రాయపనేని రమణయ్య నాయుడు, పచ్చా వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎం.రవికుమార్, కార్యవర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, సోసైటీ అధ్యక్షుడు శివకుమార్, మాజీ సోసైటీ అధ్యక్షుడు కే. మోహన్‌రావు, రామ్‌గోపాల్‌రెడ్డి, రాఘవరెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, నేతలు నాగరాజానాయుడు, రాజశేఖర్‌నాయుడు, పార్థు, ఎంపీటీసీ నాగరాజు, రాజమోహన్‌నాయుడు, శ్రీనివాసులునాయుడు, శివశంకర్‌నాయుడు, ప్రకాష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



సైదాపురం : పార్టీలోచేరిన మస్తాన్‌నాయుడుతో నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి



ఏర్పేడు : టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలకు పార్టీ కండువా కప్పి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి



శ్రీకాళహస్తి : పార్టీలో చేరిన పోలస్వామి షణ్ముగంతో పవిత్రారెడ్డి

శ్రీవారి సేవలో ప్రముఖులు

తిరుమల: తిరుమల శ్రీవారిని బుధవారం తమిళనాడు టూరిజం మంత్రి రామచంద్రన్, ఇండియన్ టేబుల్ టెన్నిస్ ప్లేయర్ సైనా జైస్వాల్ దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. శ్రీవారి దర్శనానంతరం ఆలయ రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనాలు అందించగా.. టీటీడీ అధికారులు ఘనంగా లడ్డూ ప్రసాదాలతో సత్కరించారు.



ఆలయం ఎదుట తమిళనాడు టూరిజం మంత్రి రామచంద్రన్


పాలిసెట్ ఫలితాల్లో విశ్వం విజయకేతనం



విద్యార్థులను అభినందిస్తున్న విశ్వం విద్యాసంస్థ అకడమిక్ డైరెక్టర్, కరస్పాండెంట్ తదితరులు

తిరుపతి ఎడ్యుకేషన్ : పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన పాలిసెట్–2024 పరీక్షా ఫలితాల్లో తిరుపతి వరదరజనగర్‌లోని విశ్వం విద్యాసంస్థ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు, ర్యాంకులతో విజయకేతనం ఎగురవేసినట్లు ఆ విద్యాసంస్థ అధినేత డాక్టర్ ఎన్.విశ్వనాథరెడ్డి తెలిపారు. పాలిసెట్‌కు హాజరైన తమ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకుతో పాటు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సొంత చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ ఫలితాల్లో తమ విద్యార్థి కె.సాహిత్ 120మార్కులకు 118మార్కులు సాధించి జిల్లాస్థాయి ప్రథమ ర్యాంకు సాధించినట్లు తెలిపారు. అలాగే సి.తన్మయి, కె.నిత్యశ్రీ కల్యాణి, ఎం.విగ్నేష్, లక్ష్మీశ్రీవర్ధన్‌లతో పాటు పలువురు విద్యార్థులు రాష్ట్ర, జిల్లాస్థాయి ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు పేర్కొన్నారు. అనంతరం వీరిని ఆ విద్యాసంస్థ అకడమిక్ డైరెక్టర్ విశ్వచందన్‌రెడ్డి, కరస్పాండెంట్ ఎన్.తులసీ విశ్వనాథరెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

ఐఏఎస్ కావడమే లక్ష్యం



మాది వడమాలపేట మండలం, కదిరిమంగళం గ్రామం. నా తల్లిదండ్రులు కె.మునిశేఖర్, కె.రామతులసి. రైతు కుటుంబానికి చెందిన వాడిని. తిరుపతిలోని విశ్వం విద్యాసంస్థలో పాలిసెట్‌కు శిక్షణ తీసుకున్నా. పాలిసెట్–2024 ఫలితాల్లో 120 మార్కులకు గాను 118 మార్కులు వచ్చాయి. జిల్లా స్థాయిలో మొదటి ర్యాంక్ వచ్చింది. చాలా సంతోషంగా ఉంది. భవిష్యత్తులో ఐఏఎస్ సాధించి పేద ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా.. ముందుకు సాగుతున్నా.

– కె.సాహిత్